
# బామ్మగారి మొక్కు

ఇలపావులూరి మురళీమోహనరావు




ఒరేయ్ శ్రీనివాసూ! నా పని అయిపోవసూ్త్తదిరా! ఇకనైనా నా మొర విని నన్ను కరుణించరా!"

".. .. .."

"ఒరేయ్ నిన్నేరా శీనాయ్, పలకవేం రా?"

"అబ్బబ్బ! నన్నా? శ్రీనివాసూ అంటుంటే ఆ ఏడు కొండల వాడి నేమో అనుకున్నా. ఏంటి?"

"నా పని అయిపో వస్తాందిరా. ఇకనైనా ఆ ఏడు కొండల వాడి దగ్గరకు తీసుకెళ్లి నా మొక్కు తీర్పిం చరా. చచ్చి నీ కడుపున పుడతాను."

"బామ్మా! ఈ మాటలు నువ్వు అనడం, నేను వినడం ఇది లక్షోసారి. ఇక నా కడు పున పుట్టడం నీ వల్ల కాదు. దానికి ఎప్పుడో ఆపరేషన్ చేయించాను" అన్నాను.

"చాల్లేరా బడుద్దాయ్! ఇది నలభై ఏళ్ల నాటి మొక్కు. మీ తాత గారు తీర్చ లేదు. మీ నాన్నా తీర్చ లేదు. నువ్వైనా నా కోరిక తీర్చరా. లేక పోతే నరకానికి పోతాను!" అన్నది బామ్మ.

"వెళ్లచ్చులే బామ్మా! తిరుపతి అంటే ఇక్క డుం దా? చాలా దూరం ప్రయా ణం. నాకు సెలవు దొరకాలి. డబ్బు కావాలి. మరో సారి చూద్దాం లే" బదు లిచ్చాను.

"ఒరేయ్ ... ఒరేయ్! ఎంత డబ్బు ఖర్చు పెట్టడం లేదురా నువ్వు? నా కోసం ఆ మాత్రం పెట్ట లేవురా? ఇదే మీ తాత గారైతే ఇలా అనే వారేనా? నీ పెళ్లాన్ని తీసుకుని చీటికీ మాటికీ ఊటీ అనీ, బెంగుళూరనీ వెళ్లడం లేదూ? నా దగ్గరి కొచ్చే సరికి నీకు ఎక్కడ లేని

డుబ్బ కొరతా వస్తుందిరా!" కళ్లు తుడుచుకుంది బామ్మ.

"పోనివ్వండి పాపం! తిరుప తంటే అదేమైనా అమెరికాలో ఉందా, లండన్‌లో ఉందా? మీరు కాక పోతే ఇం కెవరు తీసు కెళ్తా రు?" అని నా భార్య వనజ వంత పలికింది.

"వేల్పుల మొక్కు వెయ్యేళ్లు అన్నారు. ఈ లోపల ఎపుడైనా తీర్చుకో వచ్చు. తొంద రేమిటి?' ' అన్నాను.

"ఒరేయ్ పిచ్చి సన్నాసీ! ఆ సామెత ఈ కాలం నాటిది కాదు రా. త్రేతా యుగంలో, ద్వాపర యుగంలో మనుషులు కొన్ని వేల సంత్సరాలు బ్రతికే వారు. అందు వలన వెయ్యి సంవత్సరాల తర్వాతైనా మొక్కు తీర్చుకో వచ్చు ననుకునే వారు. ఈ కాలంలో అరవై సంవత్సరాలు బ్రతకడమే గగనంగా ఉన్నది" వివరించింది బామ్మ.

"ఇంతకూ నువ్వు ఎందుకు మొక్కుకున్నావు? ఏమని మొక్కుకున్నావు బామ్మా?" అడిగింది వనజ.

"నలభై ఏళ్ల కిందట వీళ్ల నాన్న బియ్యే పరీ క్ష ప్యాసైతే నా తలనీలా లిస్తానని మొక్కానే! ఆ ఆపద మొక్కుల వాడు కరుణించి వాడు ప్యాస య్యాడు."

"అంతేకానీ నాన్న చదివి ప్యాస్ కాలేదన్న మాట!" నవ్వుతూ అన్నాను.

"చాల్లేరా నీ రెట్ట మతపు మాటలు! నువ్వు ఎంత చదివినా వాడు కరుణిస్తేనే ఆ క్షణంలో నీకు చదివింది గుర్తు కొస్తుంది. రాత్రింబవళ్లు కష్టపడి చదివినా ఎంత మంది ఫెయిల్ కావడం లేదు?" అన్నది బామ్మ.

బామ్మతో వాదిలచడం చాలా కష్టం. ఆమెకు స్కూలు చదువు లేదనే కానీ భారత భాగవతాదులు కంఠస్థం. పైగా మంచి వాగ్ధాటి ఉన్నది. నేను పేరు కు డిగ్రీ చదివానే కానీ భార త రామాయణాల్లోని ఒక్క పద్యం కానీ, శ్లోకం కానీ నోటికి రావు. ఇప్పుడు ఆమె జీవితం చర మాంకంలో ఉన్నది. ఈ చిన్ని కోరిక తీర్చడం నా ధర్మం అనిపించింది.

"సరే. రేపు వేసవిలో పిల్లలకుసెలవు లివ్వ గానే వెళ్దాం. నీ తలనీలా లిచ్చుకో" అన్నాను.

"నా తండ్రే! నా తండ్రే! అచ్చు మీ తాత పోలికే వచ్చిందిరా నీవు!" మురిసి పోయింది బామ్మ బోసి నవ్వుతో.

నా భార్యాపిల్లలు ఆనందంతో ఎగిరి గంతేశారు.

నారాయణాద్రికి టికెట్స్ బుక్ చేశాను. టి.టి.డి. వారి ఆఫీసుకు వెళ్లి కాటేజ్ బుక్ చేశాను. ఎన్ని ప్రాంతాలు తిరిగినా, ఎన్ని ప్రదేశాలు చూసినా తిరుపతి వెళ్తుంటే ఆ ఆనందమే వేరు. ఎంత రద్దీగానైనా ఉండనీ. ఎన్ని ఇబ్బందులైనా ఎదు రవనీ. ఆ ఎత్తైన కొండలు, చిక్కని అరణ్యాలు, మెలికలు తిరిగే ఘాట్ రోడ్ ప్రయాణం. అందమైన కాటేజీలు. శ్రీనివాసుని బంగారు శిఖరం, దర్శనం కోసం బారులు తీరిన వేలాది భక్తులు, పచ్చని చెట్లతో, చల్లని గాలితో అలరారే తిరుమలలో ఒక్క రాత్రి గడిపినా జన్మ ధన్యం అనిపిస్తుంది. నాకూ ఎంతో హుషారుగా ఉన్నది. ఇక బామ్మ సంగతి చెప్పే దేముందీ?

పదమూడు గంటల సుఖ ప్రయాణం తరువాత తిరుపతి చేరాము. అక్కడి నుంచీ టాక్సీ మాట్లాడుకుని కొండ పైకి వెళ్లాము.

"నలభై ఏళ్ల తరువాత నా మొక్కు తీర బోతున్నదిరా వాసూ! నీ కడుపు చల్లగుండ! నూరేళ్లూ బ్రతకరా నా ఆయుస్సు కూడా పోసుకుని!" ఆనంద బాష్పాలు రాలుస్తూ అన్నది బామ్మ.

భగవంతుని దర్శించినంత ఆనందం కలిగింది నాకు బామ్మ ముఖంలో సంతృప్తి చేసి. అన్నీ ఉడిగి పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న పెద్దల చిన్ని చిన్ని కోరికలు తీర్చని పిన్నల జన్మ వృథా అనిపించింది నాకు. ఇన్నాళ్లుగా బామ్మ కోరిక తీర్చనందుకు పశ్చాత్తాపం కలిగింది.

స్నానాలు చేసి కొంచెం సేపు విశ్రాంతి తీసుకున్నాము. మధ్యాహ్నం భోజనం చేసి కల్యాణ కట్టకు బయలుదేరాము.

జుత్తు బాగా పెంచుకుని భక్తులు ఎపు డెపుడు మొక్కు తీర్చుకుని శ్రీవారిని దర్శిద్దా మా అన్న ఆత్రుతతో క్యూలో నిలుచున్నారు.

"మన వంతు వచ్చే సరికి కనీసం మూడు గంటలు పట్ట వచ్చు బామ్మా!" అన్నాను.

"ఎంత సేపురా? మూడు నిముషాల్లా గడిచి పోతుంది" అన్నది బామ్మ.

కానీ ఇంతలో ఏమైందో ఏమో, హఠాత్తుగా క్యూ నుంచి బయటకువచ్చింది.

"ఒరే వాసూ! ఒక సారి కాటేజీకి వెళ్దాం రా రా!" అని చకచక నడవటం మొదలుపెట్టింది.

ఏమైందో అర్థం కాక బామ్మను అనుసరించాము.

"వాసూ, ఏభై రూపాయ లిలా ఇవ్వరా" అన్నది.

"ఎందుకు బామ్మా? ఏం కావాలి?" అడిగాను.

"ముందు డబ్బివ్వరా!" ఆదేశించినట్లు అన్నది.

ఇచ్చాను. గబగబ బయటకు వెళ్లి ఐదు నిముషాల్లో తిరిగి వచ్చింది.

"ఇక్కడే ఉండండి. పది నిముషాల్లో వస్తాను' ' అని బాత్ రూమ్‌లోకి దూరింది.


బయటకు వచ్చిన బామ్మను చూసి నిశ్చేష్టుల మయ్యాము. వెండి తీగల్లా ఉండే బామ్మ వెంట్రుకలు నల్లగా నిగనిగ లాడుతు న్నాయి. నాకు చిరు కోసం వచ్చింది.

"ఏమిటి భామ్మా ఈ పని? నీ కిదేం పోయే కాలం? జుట్టుకు రం గేసుకున్నావా? నువ్వే మన్నా కుర్ర పిల్లలా ఉందా మనుకుంటున్నావా?" కసిరాను.

బామ్మ సిగ్గుతో తల వంచుకుంది. "ఒరేయ్ వాసూ! ఎప్పుడో నలభై ఏళ్ల కిందటి మొక్కు. నా తల వెంట్రుకలు అప్పుడు నిగ నిగ లాడుతూ తుమ్మెద రెక్కల్లా ఉండేవి. అందు వలన తల 'నీలా' లిస్తానని మొక్కుకున్నా. మరి ఇప్పుడో? అంతా తెల్లబడి పోయింది. నీలా లిస్తానని చెప్పి ముగ్గు బుట్ట ఇస్తే స్వామి వారికి కోపం రాదట్రా? ఇప్పుడు ఈ తల నీలా లిచ్చి నా మొక్కు తీర్చుకుంటా" ముడుచుకు పోతూ మెల్లగా చెప్పింది.

మాకు నవ్వాగ లేదు.

## కిటుకు



బట్టలపై పూసలు, చమ్కీలు కుడుతున్నారా? నీళ్లు పక్కన పెట్టుకోండి... తాగడానికి కాదు సుమా! పూసనో, చమ్కీనో కుట్టేటప్పుడు సూదిని ఆ నీళ్లలో ముంచి ఆ తడితో వాటిని తేలికగా అందుకోవచ్చు.